www.prepp.in

Prepp
Your Personal Exams Guide

| SUBJECT CODE | SUBJECT | PAPER |
|---|---|---|
| **A-00-17** | **GENERAL STUDIES** | **I** |

| HALL TICKET NUMBER | QUESTION BOOKLET NUMBER |
|---|---|
| | 154970 |
| OMR SHEET NUMBER | |
| | |

| DURATION | MAXIMUM MARKS | NUMBER OF PAGES | NUMBER OF QUESTIONS |
|---|---|---|---|
| 1 Hour 15 Minutes | 100 | 20 | 60 |

This is to certify that, the entries made in the above portion are correctly written and verified.

Candidate's Signature

Name and Signature of Invigilator

## INSTRUCTIONS FOR THE CANDIDATES

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of sixty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested to open the booklet and compulsorily examine it as below :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.

   **Example :** (A) (B) ● (D)

   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the OMR Answer Sheet given to you. If you mark at any place other than in the circle in the OMR Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. **The candidate must handover the OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the** Examination Hall. The candidate is allowed to take away the carbon copy of OMR Sheet and used Question Paper Booklet at the end of the examination.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

## అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము అరవై బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతి ప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.

   ఉదాహరణ : (A) (B) ● (D)

   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. పరీక్ష పూర్తయిన తర్వాత మీ OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్ష పర్యవేక్షకుడికి ఇవ్వాలి. వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు. పరీక్ష పూర్తయిన తరువాత అభ్యర్థులు ప్రశ్న పత్రాన్ని, OMR పత్రం యొక్క కార్బన్ కాపీని తీసుకువెళ్లవచ్చు.
10. నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.
11. లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.
12. తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.

SEAL

www.prepp.in

prepp
Your Personal Exams Guide

# GENERAL STUDIES / జనరల్ స్టడీజ్

## Paper - I / పేపర్ - I

**Note :** This paper contains **Sixty (60)** multiple choice questions of two marks each. Answer **any Fifty (50)**.

**సూచన :** ఈ ప్రశ్న పత్రంలో అరవై **(60)** ప్రశ్నలుంటాయి. ఒక్కొక్క ప్రశ్నకు రెండు **(2)** మార్కులు. ఏవైనా **(50)** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

**Direction (Q 1 - 5) :**

The following table shows the number of employees of five companies each with two departments. The number of employees in each department is same. The table also shows the ratio between male and female employees in each department.

| Company | Number of Employees | HR Dept. Male : Female | Marketing Dept. Male : Female |
|---|---|---|---|
| P | 450 | 5 : 4 | 3 : 2 |
| Q | 840 | 5 : 7 | 5 : 1 |
| R | 400 | 1 : 3 | 7 : 3 |
| S | 520 | 6 : 7 | 8 : 5 |
| T | 360 | 7 : 5 | 2 : 1 |

1. Among the given four companies which company has the highest number of female employees ?

(A) T (B) R
(C) P (D) S

2. The male employees of Marketing Dept. of company 'Q' are what percent of total employees of company 'R' ?

(A) 66.66% (B) 87.50%
(C) 12.50% (D) 75.00%

3. What is the total number of male employees of marketing departments of companies 'P', 'Q' and 'R' ?

(A) 1690 (B) 350
(C) 625 (D) 495

**సూచనలు : (1 - 5)**

కింద ఇచ్చిన పట్టికలో ఐదు కంపెనీలలోని రెండు విభాగాల ఉద్యోగుల సంఖ్య ఇవ్వడం జరిగింది. రెండు విభాగాలలోని ఉద్యోగుల సంఖ్య సమానం. రెండు విభాగాలలోని పురుషులు, స్త్రీ ఉద్యోగుల మధ్య నిష్పత్తి కూడా ఇవ్వడం జరిగింది.

| కంపెనీ | ఉద్యోగుల సంఖ్య | మానవ వనరుల విభాగం పురుషులు : స్త్రీలు | మార్కెటింగ్ విభాగం పురుషులు : స్త్రీలు |
|---|---|---|---|
| P | 450 | 5 : 4 | 3 : 2 |
| Q | 840 | 5 : 7 | 5 : 1 |
| R | 400 | 1 : 3 | 7 : 3 |
| S | 520 | 6 : 7 | 8 : 5 |
| T | 360 | 7 : 5 | 2 : 1 |

1. కింద ఇచ్చిన నాలుగు కంపెనీలలోని ఏ కంపెనీలో ఎక్కువ సంఖ్యలో మహిళా ఉద్యోగులున్నారు ?

(A) T (B) R
(C) P (D) S

2. 'Q' కంపెనీలోని మార్కెటింగ్ విభాగపు పురుష ఉద్యోగులు 'R' కంపెనీలో మొత్తం ఉద్యోగులలో ఎంత శాతం ?

(A) 66.66% (B) 87.50%
(C) 12.50% (D) 75.00%

3. 'P', 'Q', 'R' కంపెనీల మార్కెటింగ్ విభాగాలలోని మొత్తం పురుష ఉద్యోగులు ఎందరు ?

(A) 1690 (B) 350
(C) 625 (D) 495

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

4. What is the difference between the total male employees of company 'T' and the total employees of Marketing department of company 'R' ?

(A) 12 (B) 50

(C) 15 (D) 25

4. 'T' కంపెనీలోని మొత్తం పురుష ఉద్యోగులకు, 'R' కంపెనీలోని మార్కెటింగ్ విభాగపు మొత్తం ఉద్యోగులకు మధ్య ఉన్న భేదం ఎంత ?

(A) 12 (B) 50

(C) 15 (D) 25

5. What is the ratio between female employees of Marketing Dept. of company 'S' and male employees of HR Dept. of Company 'R' ?

(A) 1 : 2 (B) 400 : 520

(C) 2 : 1 (D) 260 : 200

5. 'S' కంపెనీలోని మార్కెటింగ్ విభాగపు మహిళా ఉద్యోగులకు 'R' కంపెనీలోని మానవ వనరుల విభాగపు పురుష ఉద్యోగులకు మధ్య నిష్పత్తి ఎంత ?

(A) 1 : 2 (B) 400 : 520

(C) 2 : 1 (D) 260 : 200

6. The most important component of teaching learning process is :

(A) Curriculum

(B) Classroom environment

(C) Learner

(D) Teaching technology

6. బోధన అభ్యసన ప్రక్రియలో ప్రధానమైన అంశం :

(A) విద్యా ప్రణాళిక

(B) తరగతి గది వాతావరణం

(C) అభ్యాసకుడు

(D) బోధనా సాంకేతికత

7. Logic of induction is very close to :

(A) the logic of sampling

(B) the logic of observation

(C) the logic of the controlled variable

(D) the logic of independent variable

7. ఆగమన తర్కం దగ్గరగా ఉండేది :

(A) ప్రతిచయన తర్కం

(B) పరిశీలనా తర్కం

(C) నియంత్రిత చరరాశి తర్కం

(D) స్వతంత్ర చరరాశి తర్కం

8. Which method of teaching encourages maximum participation of students ?

(A) Lecture method

(B) Discussion method

(C) Demonstration method

(D) Source method

8. ఏ బోధనా పద్ధతి విద్యార్థుల భాగస్వామ్యాన్ని గరిష్ఠంగా ప్రోత్సహిస్తుంది ?

(A) ఉపన్యాస పద్ధతి

(B) చర్చా పద్ధతి

(C) ప్రదర్శనా పద్ధతి

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

9. Why should you choose teaching as profession ?

(A) Passion for teaching

(B) Service to humanity

(C) To make easy money

(D) Mastery over subject of teaching

10. A teacher can be successful if he/she :

(A) helps students in becoming better citizens

(B) imparts subject matter to students

(C) prepares students to pass the examination

(D) presents the subject matter in a well organized manner

11. Hypothesis cannot be stated in :

(A) null terms

(B) affirmative terms

(C) general terms

(D) declarative terms

12. If a student mischiefs in the class the teacher has to :

(A) report to the headmaster

(B) report to the parents

(C) punish the student appropriately

(D) undertake a case study on the student

9. బోధనను వృత్తిగా ఎందుకు స్వీకరిస్తావు ?

(A) బోధన పట్ల వ్యామోహం

(B) మానవ సేవ

(C) సులభంగా డబ్బు సంపాదించడం

(D) బోధనా విషయంలో పాండిత్యం

10. ఉపాధ్యాయుడు / ఉపాధ్యాయురాలు విజయవంతం అయ్యేది ఎప్పుడంటే :

(A) విద్యార్థులు యోగ్యులైన పౌరులుగా రూపొందడానికి సహాయపడినప్పుడు

(B) విద్యార్థులకు విషయాన్ని బోధించినప్పుడు

(C) విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణులు కావడానికి సన్నద్ధం చేసినప్పుడు

(D) విషయాన్ని సువ్యవస్థితంగా బోధించినప్పుడు

11. పరికల్పనను వ్యక్తపరచకూడని విధానం :

(A) శూన్య పదాలు

(B) నిశ్చయార్థక పదాలు

(C) సాధారణ పదాలు

(D) ప్రకటిత పదాలు

12. తరగతిలోని విద్యార్థి కొంటె పనులు చేస్తే ఉపాధ్యాయుడు :

(A) ప్రధానోపాధ్యాయుడికి నివేదించాలి

(B) తల్లిదండ్రులకు నివేదించాలి

(C) విద్యార్థిని తగిన విధంగా శిక్షించాలి

(D) విద్యార్థి గురించి వ్యక్తి అధ్యయనం (కేస్ స్టడీ) చేపట్టాలి

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

13. The essential pre-requisite characteristics for effective teaching are given. Arrange these in order of priority.

(a) Content competence

(b) Passion for teaching

(c) Love to work with children

(d) Expertise in methods of teaching

(e) Communication skills

**Codes :**

(A) (b), (c), (a), (d), (e)

(B) (a), (b), (c), (d), (e)

(C) (e), (a), (c), (b), (d)

(D) (d), (b), (e), (a), (c)

14. Which of the following is not the characteristic of a researcher ?

(A) He is a specialist rather than a generalist

(B) He is industrious and persistant on the trial of discovery

(C) He is not inspirational to his chosen field but accepts the reality

(D) He must be an expert in statistics

15. Nine year olds are taller than seven year olds this is an example of conclusion from :

(A) Vertical study

(B) Cross-sectional study

(C) Time series study

(D) Experimental study

13. ప్రతిభావంతమైన బోధనకు అవశ్యమైన లక్షణాలను ఇవ్వడం జరిగింది. వాటిని ప్రాధాన్యతా క్రమంలో అమర్చుము.

(a) విషయ సామర్థ్యం

(b) బోధన పట్ల వ్యామోహం

(c) బాలలతో కలిసి పని చేయడాన్ని ప్రేమించడం

(d) బోధనా పద్ధతులలో ప్రావీణ్యం

(e) భావ ప్రసరణా నైపుణ్యాలు

**కోడ్స్ :**

(A) (b), (c), (a), (d), (e)

(B) (a), (b), (c), (d), (e)

(C) (e), (a), (c), (b), (d)

(D) (d), (b), (e), (a), (c)

14. క్రింద ఇచ్చిన వాటిలో పరిశోధకుడి లక్షణం కానిది ఏది ?

(A) అతడు సామాన్యుడు కాడు. అతడు నిపుణుడు.

(B) అతడు శ్రమశీలిగా ఉంటూ ఆవిష్కరణకై పట్టుదలతో ప్రయత్నించేవాడు.

(C) అతడు తాను ఎంపిక చేసుకొన్న రంగంలో స్ఫూర్తిదాయకుడు కాకున్నా యధార్థాన్ని అంగీకరించేవాడు.

(D) అతడు గణాంక శాస్త్రంలో నిష్ణాతుడై ఉండాలి.

15. తొమ్మిది సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఏడు సంవత్సరాల వయస్సు కలిగిన వారి కంటే పొడగరులు. ఇది కింద ఇచ్చిన వాటిలో దేని నుండి స్వీకరించిన ముగింపు ?

(A) క్షితిజ లంబ అధ్యయనం

(B) అడ్డుకోత అధ్యయనం

(C) కాలక్రమ అధ్యయనం

(D) ప్రయోగాత్మక అధ్యయనం

www.prepp.in

Prepp Your Personal Exams Guide

16. Which of the following is a measure of consistency ?

(A) Validity (B) Objectivity

(C) Reliability (D) Credibility

17. An example for scientific knowledge is :

(A) Authority of a Prophet

(B) Social Customs

(C) Religious Scriptures

(D) Laboratory and field experiments

18. Sita and Lavanya are older to Swapna; Suvarna is younger than both Harita and Swapna. Swapna is elder than Harita. Identify the correct statement/ statements which are true beyond any doubt.

(a) Lavanya is the eldest

(b) There are two people who are older to Swapna

(c) Harita is not the youngest

**Codes :**

(A) Only (a) and (b) are true

(B) (a), (b), (c) are true

(C) Only (b) and (c) are true

(D) (a), (b), (c) are not true

16. సంగతత్వ మాపనానికి చెందినది :

(A) సప్రమాణత (B) విషయ నిష్ఠత

(C) విశ్వసనీయత (D) నమ్మదగిన

17. శాస్త్రీయ జ్ఞానానికి ఉదాహరణ :

(A) ప్రవక్త అధికారం

(B) సాంఘిక ఆచారాలు

(C) మత గ్రంథాలు

(D) ప్రయోగ శాల, క్షేత్ర ప్రయోగాలు

18. సీత, లావణ్యలు స్వప్న కంటే పెద్దవారు; హరిత, స్వప్నల కంటే సువర్ణ చిన్నది. స్వప్న హరిత కంటే పెద్దది. అయితే కింద ఇచ్చిన వాక్యాలలో ఏవి సందేహానికి తావు లేకుండా సత్యమైనవి.

(a) లావణ్య అందరి కంటే పెద్దది

(b) స్వప్న కంటే పెద్దవారు ఇద్దరు ఉన్నారు

(c) హరిత అందరి కంటే చిన్నది కాదు

**కోడ్స్ :**

(A) కేవలం (a), (b) సత్యం

(B) (a), (b), (c) అన్నీ సత్యమైనవే

(C) కేవలం (b), (c) సత్యం

(D) (a), (b), (c) అన్నీ అసత్యమైనవే

19. **Directions :**
In making decision about important question, it is desirable to be able to distinguish between "Strong" arguments and "Weak arguments". "Strong" arguments must be both important and directly related to the question. "Weak" arguments may not be directly related to the question and may be of minor importance or may be related to the trivial aspects of the question. Question given below is followed by two arguments numbered (a), (b). You have to decide which of the argument(s) is/are "Strong" and indicate your answer accordingly.
**Statement :**
Should the Government close Telugu medium schools ?
**Arguments :**
(a) Yes, this will help the Government to save money on salaries to teachers.
(b) No, why should the Government close Telugu medium schools ?
**Codes :**
(A) Only (a) is strong
(B) Only (b) is strong
(C) Both (a) and (b) are strong
(D) Both (a) and (b) are weak

20. If the expressions 'R ⩾ U = N ⩾ S' and 'A > N ⩾ D' are true, which of the following conclusion is definitely true ?
(A) A < R (B) U > A
(C) D < S (D) R ⩾ D

21. According to Confucius the best communication :
(A) is always silent
(B) uses fewer words
(C) uses impressive words
(D) uses strong words

19. **సూచనలు :**
ముఖ్యమైన ప్రశ్నలకు సంబంధించి నిర్ణయాలు చేసేటప్పుడు 'బలమైన' వాదనలు, 'బలహీన' వాదనలను భేదపరచడం వాంఛనీయం. 'బలమైన' వాదనలు ముఖ్యమైనవే కాక అవి ప్రశ్నతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయి. 'బలహీన' వాదనలు ప్రశ్నతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉండకపోవడంతో పాటు ప్రశ్నకు సంబంధించి అప్రాధాన్యతను కలిగి ఉండటమే కాక ప్రశ్నలోని అల్ప విషయాలకు సంబంధించినవై ఉంటాయి. కింద ఇచ్చిన ప్రశ్నకు (a), (b) సంఖ్యలు గల రెండు వాదనలు ఇవ్వడం జరిగింది. వాటిలో ఏ వాదన/వాదనలు సరైనదో/సరైనవో నిర్ణయించి సమాధానం గుర్తించండి.
**ప్రవచనం :**
తెలుగు బోధనా మాధ్యమ పాఠశాలలను ప్రభుత్వం మూసివేయాలా ?
**వాదనలు :**
(a) అవును, ఇది ఉపాధ్యాయుల జీతాలపై చేసే ప్రభుత్వ ఖర్చును పొదుపు చేస్తుంది.
(b) కాదు, తెలుగు బోధనా మాధ్యమ పాఠశాలలను ప్రభుత్వం ఎందుకు మూసివేయాలి ?
**కోడ్స్ :**
(A) కేవలం (a) బలమైనది
(B) కేవలం (b) బలమైనది
(C) (a), (b) రెండూ బలమైనవే
(D) (a), (b) రెండూ బలహీనమైనవి

20. 'R ⩾ U = N ⩾ S', 'A > N ⩾ D' అనే వ్యక్తీకరణలు సత్యమైతే కింద ఇచ్చిన వాటిలో ఏ ముగింపు ఖచ్చితంగా సత్యము ?
(A) A < R (B) U > A
(C) D < S (D) R ⩾ D

21. కన్ఫ్యూషియస్ ప్రకారం ఉత్తమమైన సమాచార ప్రసారం :
(A) ఎల్లప్పటికి నిశ్శబ్దంగా ఉండేది
(B) కొన్ని పదాలను ఉపయోగించేది
(C) ప్రభావితం చేసే పదాలను ఉపయోగించేది
(D) బలమైన పదాలను ఉపయోగించేది

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

22. A's mother is the mother-in-law of the father of 'B'. 'B' is the brother of 'C' while 'A' is the father of 'M'. How is 'A' related to 'C' ?

(A) Brother
(B) Uncle
(C) Cousin
(D) Grandfather

23. A good speaker is always a :

(A) Good Writer
(B) Smart Fellow
(C) Good Listener
(D) Jovial Fellow

24. What should come in the place of question mark ?

$963 + 560 \div 35 - 35 \times 6 + 10 = \underline{\ ?\ }$

(A) 753 (B) 699
(C) 785 (D) 779

25. **Direction :**

To answer this question, carefully study the following arrangements of letters, digits and symbols.

M 7 Σ 8 L P @ ? 6 N B T Y 3 2 = E $ 4 9 © G H 5

How many such letters are there in the above series which are immediately followed by a digit ?

(A) Three (B) Four
(C) One (D) Two

26. Study the following number series. What should come in the place of question mark ?

10, 19, 53, 203, 999, __?__

(A) 5969 (B) 5996
(C) 5699 (D) 5669

27. __________ is a quality that will allow one to understand the mental and psychological state of the person we are communicating with.

(A) Antipathy (B) Sympathy
(C) Empathy (D) Apathy

22. A యొక్క 'తల్లి' 'B' యొక్క 'తండ్రి'కి 'అత్త' అవుతుంది. 'B', 'C' యొక్క సోదరుడైతే 'A', 'M' యొక్క తండ్రి. అయితే 'A', 'C'తో ఎటువంటి సంబంధం కలిగి ఉన్నట్లు ?

(A) సోదరుడు (B) అంకుల్
(C) కజిన్ (D) తాత

23. యోగ్యుడైన ప్రసంగీకుడు ఎల్లప్పటికీ :

(A) యోగ్యుడైన రచయిత
(B) చురుకైన వ్యక్తి
(C) యోగ్యుడైన శ్రోత
(D) సరసమైన వ్యక్తి

24. ప్రశ్న గుర్తు ఉంచిన చోట రావలసిన సంఖ్య

$963 + 560 \div 35 - 35 \times 6 + 10 = \underline{\ ?\ }$

(A) 753 (B) 699
(C) 785 (D) 779

25. **సూచనలు :**

ఇచ్చిన ప్రశ్నకు సమాధానాన్ని గుర్తించడానికి కింద ఇచ్చిన అక్షరాలు, అంకెలు, గుర్తుల అమరికను జాగ్రత్తగా అధ్యయనం చేయండి.

M 7 Σ 8 L P @ ? 6 N B T Y 3 2 = E $ 4 9 © G H 5

పైన ఇచ్చిన వరుస క్రమంలో తరువాత అంకె వచ్చిన అక్షరాలు ఎన్ని ఉన్నాయి ?

(A) మూడు (B) నాలుగు
(C) ఒకటి (D) రెండు

26. కింద ఇచ్చిన సంఖ్యాక్రమాన్ని అధ్యయనం చేసి ప్రశ్న గుర్తు ఉన్న చోట రావలసిన సంఖ్యను గుర్తించుము.

10, 19, 53, 203, 999, __?__

(A) 5969 (B) 5996
(C) 5699 (D) 5669

27. మనం సంభాషించే వ్యక్తికి సంబంధించిన మానసిక స్థితిని అవగాహన చేసుకోవడానికి దోహదపడే లక్షణం :

(A) విముఖత (B) సానుభూతి
(C) సహానుభూతి (D) ముభావం

28. In a certain code language, 'avoid going out' is coded as '319'. Similarly 'going for party' is coded as '612' and 'out for party' is coded as '362'. What will be the code for 'party' in the given code language ?

(A) 3

(B) 1

(C) Either '3' or '1'

(D) Either '2' or '6'

29. Etiquettes are inherent aspects of :

(A) Communication

(B) Spoken English

(C) Posh manners

(D) Classroom dynamics

30. **Statements :**

Some Apples are Bananas

Some cats are Bananas

No cat is a Doll

Which of the following inferences definitely does not follow from the above three statements ?

(A) Some Bananas are Apples

(B) Some Bananas are always not Dolls

(C) Some cats being Apple is a possibility

(D) Some Dolls may be Cats

31. Eye-Contact is an essential aspect of :

(A) Body language

(B) Book language

(C) Chinese language

(D) Verbal intimidation

28. ఒక సంకేత భాషలో 'avoid going out' ను '319' గా సూచించడం జరిగింది. అదే విధంగా 'going for party' ను '612' గా సూచించి 'out for party' ను '362' గా సూచించినట్లయితే, ఈ సంకేత భాషలో 'party' ను సూచించే సంఖ్య ఏది ?

(A) 3

(B) 1

(C) అయితే '3' లేదా '1'

(D) అయితే '2' లేదా '6'

29. శిష్టాచారం (Etiquette) అనేది దేని యొక్క స్వాభావిక అంశం ?

(A) సమాచార ప్రసారం

(B) మాట్లాడే ఇంగ్లీషు భాష

(C) సొగసైన ఆచార వ్యవహారాలు

(D) తరగతి గది గతిశీలతలు

30. **ప్రవచనాలు :**

కొన్ని ఆపిల్‌లు అరటి పండ్లు

కొన్ని పిల్లులు అరటి పండ్లు

ఏ పిల్లీ బొమ్మ కాదు

కింద ఇచ్చిన వాటిలో ఏ అనుమతి (inferences) పైన ఇచ్చిన ప్రవచనాలను ఖచ్చితంగా అనుసరించదు.

(A) కొన్ని అరటి పండ్లు ఆపిల్‌లు

(B) కొన్ని అరటి పండ్లు ఎల్లప్పటికీ బొమ్మలు కావు

(C) కొన్ని పిల్లులు ఆపిల్‌లు అయ్యే అవకాశం ఉంది

(D) కొన్ని బొమ్మలు పిల్లులు కావచ్చు

31. కంటి సంసర్గం (ఐ-కాంటాక్ట్) అనేది దేనిలో అవశ్యమైన అంశం ?

(A) శారీరక భాష

(B) పుస్తక భాష

(C) చీనా భాష

(D) శాబ్దిక బెదిరింపు

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

32. How far is point 'R' from Point 'T' ?

**Statement (I) :**

Point 'R' is 5 metres to the north of point 'M'. Point 'U' is 4 metres to the east of point 'R'. Point 'T' is to the west of point 'R' such that points 'U', 'R' and 'T' form a straight line of 6 metres.

**Statement (II) :**

Point 'Z' is 5 metres to the south of point 'T'. Point 'U' is 6 metres to the east of point 'T'. Point 'M' is 2 metres to the east of point 'Z'. Point 'R' is 5 metres to the north of point 'M'. Point 'R' lies on the line formed by joining points 'T' and 'U'.

**Codes :**

(A) Statement (I) and (II) are independently sufficient to answer the question.

(B) Statement (I) and (II) are together required to answer the question.

(C) Statement (I) alone is sufficient to answer the question while statement (II) is not sufficient to answer the question.

(D) Statement (II) alone is sufficient to answer the question while statement (I) is not sufficient to answer the question.

32. 'R' బిందువు 'T' బిందువు నుండి ఎంత దూరంలో ఉంది ?

**వాక్యము (I) :**

'R' బిందువు 'M' బిందువుకు ఉత్తరంలో 5 మీటర్ల దూరంలో ఉంది. 'U' బిందువు 'R' బిందువుకు తూర్పున 4 మీటర్ల దూరంలో ఉంది. 'T' బిందువు 'R' బిందువుకు పశ్చిమాన బిందువులు 'U', 'R', 'T' లు 6 మీటర్ల సరళరేఖను రూపొందించే విధంగా ఉంది.

**వాక్యము (II) :**

'Z' బిందువు 'T' బిందువుకు దక్షిణాన 5 మీటర్ల దూరంలో ఉంది. 'U' బిందువు 'T' బిందువుకు తూర్పున 6 మీటర్ల దూరంలో ఉంది. 'M' బిందువు 'Z' బిందువుకు తూర్పున 2 మీటర్ల దూరంలో ఉంది. 'R' బిందువు 'M' బిందువుకు ఉత్తరాన 5 మీటర్ల దూరంలో ఉంది. 'R' బిందువు అనేది 'T' బిందువు 'U' బిందువులను కలుపగా ఏర్పడిన రేఖపై ఉంది.

**కోడ్స్ :**

(A) ఇచ్చిన ప్రశ్నకు సమాధానం గుర్తించడానికి వాక్యము (I), (II) లు స్వతంత్రంగా సరిపోతాయి.

(B) ఇచ్చిన ప్రశ్నకు సమాధానం గుర్తించడానికి (I), (II) వాక్యాలు రెండూ అవసరమే.

(C) ఇచ్చిన ప్రశ్నకు సమాధానం గుర్తించడానికి వాక్యము (I) సరిపోతుంది. అయితే వాక్యము (II) సరిపోయేదిగా లేదు.

(D) ఇచ్చిన ప్రశ్నకు సమాధానం గుర్తించడానికి వాక్యము (II) సరిపోతుంది. అయితే వాక్యము (I) సరిపోయేదిగా లేదు.

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

33. If it is possible to make only one meaningful English word with the second, third, sixth and ninth letters of the word REGULATOR (using each letter only once in the words) which would be the second letter of the word from right ? If more than one such word can be formed, give 'Y' as the answer. If no such word can be formed, give 'Z' as your answer :

(A) A  (B) G

(C) Y  (D) Z

34. Lateral communication is between :

(A) Supervisor and other subordinates

(B) Equals

(C) Subordinates and superiors

(D) Plain workers and Supervisors

35. The positions of how many digits will remain same if the digits in the number 49276381 are arranged in the ascending order from left to right ?

(A) None  (B) Three

(C) Two  (D) One

36. Which of the following is correctly matched ?

(A) Kidney damage is caused by spores and pollen

(B) Eye irritation is caused by fluoride

(C) $CO_2$ causes damage to Kidney and Liver

(D) Depletion of Ozone layer in the stratosphere will cause skin cancer

33. REGULATOR అనే ఇంగ్లీషు పదంలోని రెండవ, మూడవ, ఆరవ, తొమ్మిదవ అక్షరాలను ఒక్కసారే ఉపయోగిస్తూ రూపొందించిన అర్థవంతమైన ఒకే ఒక్క పదంలో కుడి నుంచి రెండవ అక్షరం ఏమై ఉంటుంది. ఒక వేళ ఆ అక్షరాలను ఉపయోగించి ఒకదానికంటే ఎక్కువ అర్థవంతమైన పదాలు రూపొందించగలిగితే, 'Y' ను మీ సమాధానంగా గుర్తించండి. ఆ అక్షరాలను ఉపయోగించి అర్థవంతమైన పదమే రూపొందించలేకపోతే 'Z'ను మీ సమాధానంగా గుర్తించండి.

(A) A  (B) G

(C) Y  (D) Z

34. పార్శ్వ సమాచార ప్రసారం జరిగేది :

(A) పర్యవేక్షకుడు, సహాయ సిబ్బంది మధ్య

(B) సమతుల్యుల మధ్య

(C) సహాయ సిబ్బంది, పై అధికారి మధ్య

(D) నిష్కపట పనివారు, పర్యవేక్షకుల మధ్య

35. 49276381 అనే సంఖ్యలోని అంకెలను ఎడమ నుండి కుడికి ఆరోహణ క్రమంలో అమరిస్తే ఎన్ని అంకెల స్థానాలు పూర్వం లాగే ఉంటాయి ?

(A) ఏదీ ఉండదు  (B) మూడు

(C) రెండు  (D) ఒకటి

36. కింద ఇచ్చిన వాటిలో సరిగా జతపరిచినది :

(A) సిద్ధ బీజాలు, పుప్పొడి రేణువులు కిడ్నీకి నష్టం కలిగిస్తాయి

(B) ఫ్లోరైడ్ కళ్లలో మంటను కలిగిస్తుంది

(C) $CO_2$ కిడ్నీలకు, కాలేయానికి నష్టాన్ని కలిగిస్తుంది

(D) స్ట్రాటోస్ఫియర్‌లో ఓజోన్ పొర క్షీణత చర్మ కాన్సర్‌ను కలిగిస్తుంది

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

37. Which one of the following is an example of secondary pollutant ?

(A) $CO_2$ (B) CO

(C) $SO_2$ (D) $H_2SO_3$

38. "There shall be equality of opportunity for all citizens in matters relating to employment or appointment to any office under the state" is assured by :

(A) Article 15 (B) Article 16

(C) Article 17 (D) Article 14

39. The best method of imparting value education is :

(A) Preaching (B) Pursuading

(C) Role playing (D) Modeling

40. WWW is ________.

(A) Internet

(B) All the connected networks

(C) One of the networks

(D) A document

41. Plant based pesticides :

(a) Parathion (b) Aldrin

(c) Neem oil (d) Nicotene

**Codes :**

(A) (a) and (b)

(B) (b) and (c)

(C) (c) and (a)

(D) (c) and (d)

37. గౌణ కాలుష్య కారకానికి ఉదాహరణ :

(A) $CO_2$ (B) CO

(C) $SO_2$ (D) $H_2SO_3$

38. "ప్రభుత్వ ఆధీనంలో పని చేసే కార్యాలయాలలోని ఉద్యోగాలు, నియామకాలలో పౌరులందరికి సమాన అవకాశాలుంటాయి" అని హామీ ఇచ్చేది :

(A) అధికరణం 15 (B) అధికరణం 16

(C) అధికరణం 17 (D) అధికరణం 14

39. విలువల విద్యను అందిచడానికి యోగ్యమైన పద్ధతి :

(A) ఉపదేశించడం (B) నచ్చజెప్పడం

(C) పాత్రధారణ (D) నమూనీకరణ

40. WWW అనేది ________.

(A) అంతర్జాలం

(B) సంధానించబడిన అన్ని సమాహారాలు

(C) సమాహారాలలో ఒకటి

(D) ఒక దస్తావేజు

41. వృక్ష ఆధారిత పురుగు మందులు :

(a) పారాథియాన్ (b) అల్డ్రిన్

(c) వేపనూనె (d) నికోటిన్

**కోడ్స్ :**

(A) (a) మరియు (b)

(B) (b) మరియు (c)

(C) (c) మరియు (a)

(D) (c) మరియు (d)

www.prepp.in

42. Which of the following are true about the functioning of UGC ?

(a) Promoting and Coordinating University Education

(b) Framing regulation on minimum standards of education

(c) Disbursing grants to the Universities and colleges

(d) Giving affiliation to the colleges

**Codes :**

(A) Only (a), (b) are true

(B) Only (a), (c) are true

(C) Only (a), (b), (c) are true

(D) (a), (b), (c), (d) are true

42. కింద ఇచ్చిన వాటిలో UGC విధులకు సంబంధించి సత్యమైనవి ఏవి ?

(a) విశ్వవిద్యాలయ విద్యను ప్రోత్సహించడం, సమన్వయం చేయడం

(b) కనీస విద్యాప్రమాణాలను రూపొందించడం

(c) కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు నిధులను అందించడం

(d) కళాశాలలకు అనుబద్ధతను ఇవ్వడం

**కోడ్స్ :**

(A) కేవలం (a), (b) సత్యము

(B) కేవలం (a), (c) సత్యము

(C) కేవలం (a), (b), (c) సత్యము

(D) (a), (b), (c), (d) సత్యము

43. Air borne pollutants that cause Asthma and Bronchitis :

(a) Pollen grains (b) Mercury

(c) Bacteria (d) Lead

**Codes :**

(A) (a) and (b)

(B) (b) and (c)

(C) (a) and (c)

(D) (b) and (d)

43. అస్తమా, బ్రాంకటిస్ కలిగించే గాలిలోని కాలుష్యాలు :

(a) పుప్పొడి రేణువులు (b) పాదరసం

(c) బాక్టీరియా (d) సీసము

**కోడ్స్ :**

(A) (a) మరియు (b)

(B) (b) మరియు (c)

(C) (a) మరియు (c)

(D) (b) మరియు (d)

44. The Focal Theme of Indian Science Congress, 2018 is ________.

(A) Science and Technology : New Horizons

(B) Science and Technology : Reaching New Heights

(C) Science with Human Face

(D) Science and Technology : Reaching the Unreached

44. 2018 సంవత్సరంలో జరిగే జాతీయ సైన్సు కాంగ్రెస్ యొక్క ప్రధాన ఇతివృత్తం :

(A) శాస్త్ర సాంకేతికత : కొత్త దిగంతాలు

(B) శాస్త్ర సాంకేతికత : కొత్త శిఖరాలను చేరుకోవడం

(C) సైన్స్ విత్ హ్యూమన్ ఫేస్

(D) శాస్త్ర సాంకేతికత : చేరని వారిని చేరుకోవడం

Prepp
Your Personal Exams Guide

45. GPRS is a :

(A) Wired Communication Service

(B) Computer Programme

(C) Cell Phone Device

(D) Wireless Communication

46. ITES stands for :

(A) Information Technology Engaged Systems

(B) Information Technology Enabled Systems

(C) Information Technology Enabled Services

(D) Information Technology Entry level Systems

47. One of the following is not a social networking sites :

(A) Facebook (B) Notebook

(C) Linkedin (D) Twitter

48. Which of the following is not matched correctly ?

(A) National Academy of Agricultural Research Management - Hyderabad

(B) National Institute of Mental Health and Neurosciences - Bengaluru

(C) Directorate of Forest Education - Bhopal

(D) Central Institute of Psychiatry - Ranchi

45. GPRS అనేది :

(A) తంత్రీ సహిత సమాచార ప్రసార సేవ

(B) కంప్యూటర్ ప్రోగ్రాం

(C) సెల్‌ఫోన్ పరికరం

(D) తంత్రీ రహిత సమాచార ప్రసారం

46. ITES సూచించేది :

(A) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంగేజ్‌డ్ సిస్టమ్స్

(B) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎనేబుల్డ్ సిస్టమ్స్

(C) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎనేబుల్డ్ సర్వీసెస్

(D) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంట్రీ లెవల్ సిస్టమ్స్

47. కింద ఇచ్చిన వాటిలో సామాజిక సమాహారం కానిది ఏది ?

(A) ఫేస్‌బుక్ (B) నోట్‌బుక్

(C) లింక్‌డిన్ (D) ట్విట్టర్

48. కింద ఇచ్చిన వాటిలో సరిగా జతపరచనిది ఏది ?

(A) నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసర్చ్ మేనేజ్‌మెంట్ - హైదరాబాద్

(B) నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ & న్యూరోసైన్సెస్ - బెంగళూరు

(C) డైరెక్టరేట్ ఆఫ్ ఫారెస్ట్ ఎడ్యుకేషన్ - భోపాల్

(D) సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైకియాట్రి - రాంచి

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

49. Which one of the following is considered as the third dimension of higher education in India ?

(A) Teaching (B) Research

(C) Extension (D) Training

50. Which one of the following is the source of agricultural pollution ?

(A) $SO_2$ (B) Fungicides

(C) $H_2S$ (D) $NO_2$

51. Which of the following is the most appropriate definition for computer ?


(A) An electro mechanical device that processes information

(B) Natural language processing machine

(C) An information processing electronic machine

(D) All of the above

52. In the figure below, the 'circle' represents Boys, the 'triangle' represents Players and the 'square' represents Rural. What portion represents Rural Sports Boys ?




(A) E (B) F

(C) D (D) B

53. Which of the following is a disadvantages of ICT ?

(A) Fastest dissemination of information

(B) World becoming a global village

(C) Roumors spreading at electronic speed

(D) Learning at one's own pace

49. కింద ఇచ్చిన వాటిలో భారతదేశంలోని ఉన్నత విద్యకు సంబంధించి తృతీయ పార్శ్వమని భావించబడుతున్నది ఏది ?

(A) బోధన (B) పరిశోధన

(C) విస్తరణ (D) శిక్షణ

50. వ్యవసాయిక కాలుష్యానికి ఆధారం :

(A) $SO_2$ (B) ఫంగిసైడ్స్

(C) $H_2S$ (D) $NO_2$

51. కింద ఇచ్చినవాటిలో కంప్యూటర్‌కు సరైన నిర్వచనం ఏది ?


(A) సమాచారాన్ని విశ్లేషించే ఒక విద్యుత్ యాంత్రిక పరికరం

(B) సహజమైన భాషా విశ్లేషణ యంత్రం

(C) సమాచారాన్ని విశ్లేషించే విద్యుత్ యంత్రం

(D) పైవన్నీ

52. కింద ఇచ్చిన చిత్రంలో 'వృత్తం' బాలురను, 'త్రిభుజం' ఆటగాళ్ళను, 'చతురస్రం' గ్రామీణులను సూచిస్తాయి. అయితే ఏ భాగం గ్రామీణ బాలుర ఆటగాళ్ళను సూచిస్తుందో గుర్తించండి.




(A) E (B) F

(C) D (D) B

53. కింద ఇచ్చిన వాటిలో ఏది ICT ప్రతికూలత ?

(A) సమాచారాన్ని వేగంగా వ్యాపింపజేయడం

(B) ప్రపంచం ఒక భౌగోళిక గ్రామంగా మారడం

(C) పుకార్లు విద్యుత్ వేగంతో వ్యాపించడం

(D) స్వీయ స్థోమతకు తగ్గట్లుగా అభ్యసించడం

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

54. Man Made disasters :

(a) Earthquakes

(b) Volcanic eruptions

(c) Avalanches

(d) Bhopal gas tragedy

**Codes :**

(A) Only (a) is correct

(B) Only (a) and (b) are correct

(C) Only (d) is correct

(D) (b) and (c) are correct

**Read the following passage and answer the questions from 55 to 60 given below :**

Social sciences has always been involved in an uneasy relationship with the demands of time. Of course great thinkers, Gandhi, Tolstoy, Thoreau have always advocated the role of social sciences in the previous three industrial revolutions, the forthcoming fourth one is not inclined to rate the importance of social sciences. A World Bank report says, measures are needed to enhance the quality and relevance of higher education in India so that the education system is more demand driven, quality conscious and forward looking.

The problem with social sciences is that they are slow in responding to the demands of the economy. Private universities have risen to these demands and are augmenting courses like industrial psychology, labour sociology, law, management, accountancy and global governance. Alas! These are not core social sciences per se.

54. మనిషి సృష్టించే విపత్తులు :

(a) భూకంపాలు

(b) అగ్నిపర్వత విస్ఫోటనాలు

(c) హిమపాతాలు

(d) భోపాల్ గ్యాస్ దుర్ఘటన

కోడ్స్ :

(A) కేవలం (a) సరైనది

(B) (a), (b) సరైనవి

(C) కేవలం (d) సరైనది

(D) (b), (c) సరైనవి

**కింద ఇచ్చిన పాఠ్యభాగాన్ని చదివి 55 నుండి 60 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.**

సామాజిక శాస్త్రాలు ఎల్లప్పటికీ కాలానికి సంబంధించిన డిమాండ్‌తో వ్యాకుల సంబంధాన్ని కలిగి ఉంది. ప్రసిద్ధ చింతనాపరులైన గాంధీ, టాల్‌స్టాయ్, థోరోలు ముగ్గురూ గడచిన మూడు పారిశ్రామిక విప్లవాల కాలంలో సామాజిక శాస్త్రాల పాత్రను సమర్థించారు. అయితే రాబోయే నాలుగవ పారిశ్రామిక విప్లవం సామాజిక శాస్త్రాలకు ప్రాధాన్యతను ఇవ్వడానికి ఇష్టపడటం లేదు. భారతదేశపు ఉన్నత విద్యలో గుణాత్మకత, సంగతత్వాన్ని డిమాండ్‌కు అనుగుణంగా, జాగరూకతతో ముందు చూపుకు అనుగుణంగా పెంచవలసిన అవసరం ఉన్నదని ప్రపంచబ్యాంకు నివేదిక చెబుతోంది.

సామాజిక శాస్త్రాలతో వచ్చిన ఇబ్బందేమిటంటే అవి ఆర్థికరంగపు డిమాండ్‌కు అనుగుణంగా ప్రతిస్పందించడంలో నెమ్మదిగా వ్యవహరిస్తాయి. అయితే ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఈ డిమాండ్ స్థాయికి ఎదిగి పారిశ్రామిక మనోవిజ్ఞాన శాస్త్రం, శ్రామిక సమాజ శాస్త్రం, న్యాయ, మేనేజ్‌మెంట్, అకౌంటెన్సీ, ప్రపంచ పరిపాలన వంటి కోర్సులను అందిస్తున్నాయి. కానీ ఇవేవీ మౌలిక సమాజ శాస్త్రాలుగా అందించడం లేదు.

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

Abdul Kalam had understood the importance of these demands and advised engineering colleges to offer courses in philosophy, sociology and literature.

It is high time social scientists rise to the occasion and stop the erosion of human values, seen in physical sciences and software technologies. They have to sell the idea that all successful men are not happy but all happy men are successful.

55. The passage is worried about the depletion of moral values among :
   (A) Software professionals
   (B) Professional politicians
   (C) Relevance of physical sciences
   (D) Importance of Government

56. Social sciences have always had :
   (A) good relationship with demands of time
   (B) no relationship with demands of economy
   (C) uneasy relationship with demands of time
   (D) slow relationship with economy

57. According to the passage every happy man is :
   (A) Successful
   (B) Arrogant
   (C) Unsuccessful
   (D) Lazy

ఈ డిమాండ్‌లను, ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంజినీరింగ్ కళాశాలలు తత్వశాస్త్రం, సమాజ శాస్త్రం, సాహిత్యం వంటి కోర్సులను అందించాలని అబ్దుల్ కలాం సూచన చేశాడు.

భౌతిక శాస్త్రాలు, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీల్లో క్షీణిస్తున్న మానవ విలువలను ఆపడానికి సామాజిక శాస్త్రవేత్తలు తిరుగబడవలసిన సమయం ఎప్పుడో ఆసన్నమైంది. వీరందరూ కలిసి, విజయం సాధించిన వారందరూ సంతోషంగా ఉన్నట్లు కాదని, కానీ సంతోషంగా ఉండే వారందరూ విజయం సాధిస్తారనే భావనను సమాజంలోకి తీసుకువెళ్ళాలి.

55. ఈ పాఠ్యభాగం కింద ఇచ్చినవారిలో ఎవరిలో విలువల తరుగుదలకు సంబంధించి కలత చెందింది ?
   (A) సాఫ్ట్‌వేర్ వృత్తిదారులు
   (B) వృత్తిపర రాజకీయవేత్తలు
   (C) భౌతిక శాస్త్రాల సంగతత్వం
   (D) ప్రభుత్వ ప్రాధాన్యత

56. సామాజిక శాస్త్రాలు ఎల్లప్పటికీ కలిగి ఉండేవి :
   (A) కాలం డిమాండ్‌తో యోగ్యమైన సంబంధం
   (B) ఆర్థికరంగ డిమాండ్‌తో సంబంధం కలిగి ఉండవు
   (C) కాలం డిమాండ్‌తో వ్యాకుల సంబంధం
   (D) ఆర్థికరంగంతో నెమ్మదియైన సంబంధం

57. పాఠ్యభాగం ప్రకారం సంతోషకరమైన మనిషి :
   (A) విజయవంతుడు
   (B) కోపిష్టి
   (C) విజయవంతుడు కాదు
   (D) సోమరి

www.prepp.in

prepp
Your Personal Exams Guide

58. The passage criticizes :

(A) Erosion of values

(B) Negative mind set of social scientists

(C) Advocates encouraging social sciences

(D) Importance of sciences of management

59. Private universities :

(A) Do not offer core social sciences

(B) Offer core social sciences

(C) Are slow in responding to demands of the economy

(D) Do not help democratic aspirations

60. Abdul Kalam was a votary of :

(A) Social Governance

(B) Social Democracy

(C) Social Worship

(D) Social Sciences

-oOo-

58. ఈ పాఠ్యభాగం విమర్శించేది :

(A) విలువల క్షీణత

(B) సమాజ శాస్త్రవేత్తల ప్రతికూల మానసిక స్థితి

(C) సామాజిక శాస్త్రాలను ప్రోత్సహించాలని సూచిస్తుంది

(D) మేనేజ్‌మెంట్ శాస్త్రాల ప్రాధాన్యత

59. ప్రైవేటు విశ్వవిద్యాలయాలు :

(A) మౌలిక సామాజిక శాస్త్రాలను అందించవు.

(B) మౌలిక సామాజిక శాస్త్రాలను అందిస్తాయి.

(C) ఆర్థికరంగ డిమాండ్‌కు నెమ్మదిగా ప్రతిస్పందిస్తాయి.

(D) ప్రజాస్వామిక ఆకాంక్షలకు సహాయం చేయవు.

60. అబ్దుల్ కలాం మద్దతు పలికింది :

(A) సామాజిక పాలన

(B) సామాజిక ప్రజాస్వామ్యం

(C) సామాజిక ఆరాధన

(D) సామాజిక శాస్త్రాలు

-oOo-

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

Space For Rough Work

SEAL